క్లుప్తంగా

దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలి



నాగిరెడ్డిపేట: గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని మాల్తుమ్మెద గ్రా మ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికా ర్డులను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఉన్నారు.

రికార్డుల పరిశీలన

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని జంగమాయిపల్లి పంచాయతీ రికార్డులను ఎంపీవో ప్రకాశ్ శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య పనులు, నర్సరీ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యదర్శి సాయిరెడ్డి తదితరులున్నారు.

ఇంటర్ కాలేజీ ఏర్పాటు కోసం పరిశీలన



నాగిరెడ్డిపేట: మండలానికి మంజూరైన ప్రభుత్వ ఇంటర్ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం శుక్రవారం జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్‌సలాం స్థానిక నాయకులతో కలిసి మండలంలోని గోపాల్‌పేట హైస్కూల్‌లో తరగతి గదులను పరిశీలించారు. శనివారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా కాలేజీని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. మండలానికి మంజూరైన ఇంటర్ జూనియర్ కాలేజీలో ఈ ఏడాది అడ్మిషన్లు తీసుకుంటామన్నారు. ఈ నెల 9 వరకు ఇంటర్ అడ్మిషన్లు కొనసాగుతాయని తెలిపారు. ఎంపీపీ రాజ్‌దాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వంశీగౌడ్ పాల్గొన్నారు.

అర్హులనే ఎంపిక చేయాలి



భిక్కనూరు: గ్రామసభలను ఏర్పాటు చేసి నిరుపేద దళితులకు దళితబంధు పథకాన్ని అందించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడారు. దళిత బంధు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, ఇది తగదన్నారు. కౌశిలాల్‌నాయక్, కడెం ప్రవీణ్, భూపతిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని మల్లూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పట్లోళ్ల దుర్గారెడ్డి, మనోహర్, విఠల్‌రెడ్డి, బాబుసేట్, ఆనంద్ కుమార్, మౌలాన పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తు ఈనెల 7న మందకృష్ణ మాదిగ మహా పాదయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. పద్మారావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణది అగ్రస్థానం



ఎల్లారెడ్డిరూరల్: అభివృద్ధిలో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ ఉషాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్లు నర్సింలు, సాయిలు, సర్పంచ్ రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన ఆరోగ్యమిత్రలు

కామారెడ్డి టౌన్: తమకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆరోగ్యశ్రీ విభాగంలో పని చేస్తున్న ఉమ్మడి జిల్లాల ఆరోగ్య మిత్రలు శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. రాష్ట్ర ఆరోగ్యశ్రీ కార్యాలయం ఎదుట ధర్నాలో జిల్లా మిత్రలు పాల్గొన్నారు.

ఇంటి భోజనమే దిక్కు!

- వంట చేయడానికి ముందుకు రాని ఏజెన్సీలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



బండరెంజల్ పాఠశాలలో ఇంటి నుంచి తెచ్చుకున్న అన్నం తింటున్న విద్యార్థులు

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందడం లేదు. వంట ఏజెన్సీల నిర్వాహకులు, కార్మికులు సమ్మె విరమించినా బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాల్లో వంట ఏజెన్సీల నిర్వాహకులు మొట్టు దిగడం లేదు. దీంతో మూడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంటి భోజనం దిక్కవుతోంది. బిచ్కుంద మండలంలో 50 ప్రభుత్వ పాఠశాలలు 4,600 మంది విద్యార్థులు, మద్నూర్ మండలంలో 46 పాఠశాలలు 4,600 మంది విద్యార్థులు, జుక్కల్ మండలంలో 45 పాఠశాలలు 4,900 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయా మండలాల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు వంట చేయకపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదు. దీంతో విద్యార్థులు ఇళ్ల నుంచి టిఫిన్స్ బాక్స్, వాటర్ బాటిళ్లను తెచ్చుకొని పాఠశాలల్లో భోజనం చేస్తున్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించడంతో మిగతా ప్రాంతాల్లో కార్మికులు సమ్మె విరమించారు. ఈ మండలాల్లో మాత్రం నిర్వాహకులు తమ అన్ని డిమాండ్లు పరిష్కరిస్తేనే వంట చేస్తామని అంటున్నారు. ఇతరులు వంట చేయకుండా అడ్డుకుంటున్నారు. దీంతో విద్యార్థులు భోజనం అందక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినా.. మధ్యాహ్న భోజనం నిర్వహణపై అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారులు ఇకనైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

వండటం లేదు

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు చెల్లించినా నిర్వాహకులు వంట చేయడం లేదు. బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాల్లోని ఏజెన్సీలు, కార్మికులు వంట చేయకపోవడంతో విద్యార్థులకు భోజనం అందడం లేదు. ఏజెన్సీ తీరుపై ఉన్నతాధికారుల నివేదించాం. – రాములు, ఎంఈవో

‘కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం’



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు



మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

కామారెడ్డి టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయకుంటే శనివారం జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని కామారెడ్డి విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నేటి సభలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ. 5వేల కోట్లు, కామారెడ్డి జిల్లాలో రూ. 50కోట్ల నిధులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీవీఎం నాయకుడు విఠల్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆజాద్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

కామారెడ్డి టౌన్: కామారెడ్డి జిల్లా కేంద్రానికి శనివారం వస్తున్న మంత్రి కేటీఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రూ.50కోట్లకు పైగా బకాయిలు విద్యార్థులకు రావాల్సి ఉన్నాయన్నారు. నిధులు విడుదల చేయాలన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు



మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్‌లో ముత్యాల నర్సింహారెడ్డి ఆయన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం ఎంపీపీ నర్సింగరావ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, బాల్‌చంద్రం, సర్పంచ్ మమత, ఉపసర్పంచ్ ఎల్లయ్య, బాబు, రమేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

బైక్ షో రూమ్ ప్రారంభం



సదాశివనగర్: సదాశివనగర్‌లో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర హీరో షోరూంను ఉమ్మడి జిల్లా హీరో షోరూం మేనేజర్ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. నిర్వాహకులు రమేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కెడెట్లకు అభినందన

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ విభాగం నూతన కార్యాలయాన్ని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. తొలుత ఎన్‌సీసీ కెడెట్లు ప్రిన్సిపాల్‌కు అధికారికంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్మీ, పోలీసు ఉద్యోగాలు పొందిన కెడెట్లను ప్రిన్సిపాల్ అభినందించారు. ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ రామస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బీబీపేట: మండల కేంద్రంలోని టీఎస్ఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తుమ్మల అక్షయ అండర్ 17 విభాగంలో, తుమ్మల అర్జున్ అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రవీంద్రరెడ్డి తెలిపారు. విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌లో..

భిక్కనూరు: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు పతకాలను సాధించారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి పండరి, పదో తరగతి విద్యార్థి రితిక్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలను సాధించారు. వారిని శుక్రవారం కళాశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు సన్మానించారు. జాతీయ స్థాయి పోటీలకు పండరి ఎంపికయ్యాడు. ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్, ప్రభాకర్, పీడీ సత్యనారాయణ, పీఈటీ స్వామి పాల్గొన్నారు.

పంటల పరిశీలన



గాంధారి: మండలంలోని గాంధారి, చద్మల్ గ్రామాల్లో వరి, పత్తి పంటలను ఏవో నరేష్ శుక్రవారం పరిశీలించారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల పాటించాలని సూచించారు. పత్తి, వరిలో తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

లెక్చరర్లను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న కళాశాల సాధన సమితి సభ్యులు

బీబీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కళాశాల సాధన సమితి సభ్యులు కోరారు. శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాల ఏర్పాటు అయి దాదాపు మూడు నెలల అవుతున్నా.. అధ్యాపకులను నియమించకపోవడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాల ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారి కామారెడ్డి నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో బీబీపేట జూనియర్ కళాశాలకు అధ్యాపకులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి దేవరాజు, తంగళపల్లి సంతోష్ గౌడ్, సుధీర్, స్వామి పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం



పిట్లం(జుక్కల్): పిట్లంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం దివ్యాంగ విద్యార్థుల కోసం ఎంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటు చేశారు. ఫిజియోథెరపిస్ట్ విశాలాక్షి 12 మంది విద్యార్థులకు ఫీజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కమల్ కిశోర్, గంగాధర్, సీఆర్పీ హైమద్ పాషా పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

పిట్లం(జుక్కల్): పిట్లం ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు హరికిషన్‌రావు 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 10 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి ఆస్పత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, బిజుగం చంద్రశేఖర్, మర్గల వేణు, కాశీరెడ్డి పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక..



లింగంపేట: మండలంలోని బోనాల్ గ్రామ కుర్మ యువ చైతన్య సమితి కార్యవర్గం ఎన్నిక శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ కుమార్ తెలిపారు. అధ్యక్షుడిగా కుర్మ సాయిలు, ఉపాధ్యక్షుడు హన్మంతు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కాశీరాం, కోశాధికారిగా గంగయ్య, ప్రచార కార్యదర్శిగా మల్లయ్య, కార్యదర్శిగా లచ్చయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బతుకమ్మ చీరల పంపిణీ





చిట్యాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న నాయకులు, బోర్లంలో..

జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహిళలకు ప్రజాప్రతినిధులు, నాయకులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలను అందిస్తోందన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



దోమకొండ మండలం లింగుపల్లిలో..



బాన్సువాడలో..

క్రీడా పరికరాల పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శోభ

నిజాంసాగర్: మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ యువకులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత యువకుల కోసం ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, నాయకులు వాజిద్ అలీ, కాశయ్య, ఇఫ్తాకర్, విజయ్‌కుమార్, సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆరెపల్లిలో క్రీడా పరికరాల పంపిణీ

రాజంపేట: మండలంలోని ఆరెపల్లిలో శుక్రవారం సర్పంచ్ యాదగిరి ఆధ్వర్యంలో కేసీఆర్ క్రీడా కిట్లను పంపిణీ చేశారు. కార్యదర్శి ప్రశాంత్, బిక్కాజి భూంరావు, మాణిక్యం పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



పోచారంలో..

బాన్సువాడ రూరల్: ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ వైస్ ఎంపీపీ హరిసింగ్ కోరారు. శుక్రవారం మండలంలోని పోచారంలో సర్పంచ్ పరిగె రాధతో కలిసి యువకులకు మంజూరైన క్రీడా సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సచిన్, విజయ్‌గౌడ్, నరేష్‌గౌడ్, లతీఫ్, బలరాంనాయక్, సాయిరెడ్డి, హర్షానాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

భిక్కనూరు: ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఒక్కరికే సాధ్యమని భిక్కనూరు ఎంపీపీ గాలిరెడ్డి, రామేశ్వర్‌పల్లి సర్పంచ్ పోతిరెడ్డి అన్నారు. శుక్రవారం వారు భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కామారెడ్డి ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన గోవర్ధన్ ఇంకా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కామారెడ్డి నుంచి పోటీకి సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించారన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న నాయకులు

జెడ్పీటీసీ పద్మనాగభూషణంగౌడ్, వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడ్డిచ సింగిల్‌విండో చైర్మన్ భూంరెడ్డి, అమృత్‌రెడ్డి, అనంత్‌గౌడ్, మద్ది ప్రమోద్‌రెడ్డి, పెద్దోళ్ల రాజు, మధుసూదన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు



రాజంపేటలో అరెస్టయిన నాయకులు



సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో..

రాజంపేట/బాన్సువాడ/సదాశివనగర్: బిచ్కుందలో ఆస్పత్రి ప్రారంభించడానికి మంత్రి హరీశ్‌రావు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అరెస్టులను ఖండించారు. అరెస్టయిన వారిలో రాజంపటే మండల అధ్యక్షుడు యాదవ్‌రెడ్డి, అంకం కృష్ణరావు, రంగ గంగాధర్ గౌడ్, బాన్సువాడ నాయకులు మాసాని శేఖర్‌రెడ్డి, మంత్రి గణేష్, కాసుల రోహిత్, రెంజర్ల సాయిలు, సదాశివనగర్ మండలాధ్యక్షుడు సంతోష్ పాటిల్, కోతి లింగారెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సారెడ్డి ఉన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



సంఘమేశ్వర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘం ప్రతినిధులు

దోమకొండ: మండలంలోని సంఘమేశ్వర్‌లో దళిత బంధు అనర్హులకు ఇస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం దళిత సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. సంపన్నులకు పథకం మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. పేదలు, అర్హులకు దళితబంధు రావడం లేదన్నారు. సడుగు రాజు, సడుగు సీతారాములు, శీలం అశోక్, సడుగు రమేష్, సడుగు శంకర్, బట్టు రాజయ్య, బట్టు రాకేష్, బట్టు సందీప్, సడుగు పోశమ్మ, సడుగు శ్యామల పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

కామారెడ్డి టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 30 మంది కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని రోటరీ క్లబ్ సభ్యుడు పాలబోయిన సత్యం కోరారు. రాజనర్సింహారెడ్డి, సుధాకర్, శ్రీశైలం, నంగునూరి కాశీనాథం, నాగభూషణం, వెంకటరమణ, కృష్ణమూర్తి, కళాశాల డైరెక్టర్లు హరిస్మరణ్ రెడ్డి, బాలాజీరావు, ప్రిన్సిపాల్ సాయిబాబా పాల్గొన్నారు.

సంక్షిప్తం

బంజారాలు తరలిరావాలి

బాన్సువాడ రూరల్: కామారెడ్డిలో ఈనెల 8న నిర్వహించే బంజారా భవన్ భూమిపూజ కార్యక్రమానికి జిల్లాలోని బంజారాలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం బాన్సువాడ మండల అధ్యక్షులు రాము రాథోడ్ కోరారు. కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెద్దకొడప్‌గల్: పెద్దకొడప్‌గల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తిర్మల్ రెడ్డి అందించారు. సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, నాయకులు గుండేరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బాధ్యతల అప్పగింత

నిజాంసాగర్: మండల కేంద్రంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రికార్డులు, నిత్యావసరాల స్టాక్‌ను అందజేశారు. అంగన్‌వాడీలు సమ్మెను విరమించండంతో వారికి రికార్డులు, స్టాక్ అందించారు. అంగన్‌వాడి టీచర్లు ఎలిజబెత్, విజయలక్ష్మి, అనిత తదితరులు ఉన్నారు.

నాలుగో రోజుకు చేరిన దీక్ష

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని జుక్కల్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. జుక్కల్ మండల అభివృద్ధితో పాటు రెవెన్యూ డివిజన్ చేయాలని యూత్‌ఫోరం సభ్యులు నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు దీక్షను విరమించే ప్రసక్తే లేదని యూత్ ఫోరం సభ్యులు పేర్కొంటున్నారు.

ఓబన్నకు నివాళి

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో స్వాతంత్ర్య సమర యోధుడు ఒడ్డెర ఓబన్న వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడి, ఇంద్రకరణ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, రాజు, రమేశ్, నర్సింలు పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్ అవినీతి పాలన అంతం’



ఎల్లారెడ్డిరూరల్: రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమవుతుందని ఏఐసీసీ కార్యదర్శి, కేరళ రాష్ట్ర ఎమ్మెల్యే పీసీ విష్ణు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్‌ను గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, హఫీజ్, పరంధాములు, చిరంజీవులు పాల్గొన్నారు.

సన్మానించిన మదన్‌మోహన్ వర్గీయులు

ఎల్లారెడ్డి: ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణును మదన్‌మోహన్ వర్గీయులు శుక్రవారం సన్మానించారు. ఆరీఫ్, అజర్, సాయిలు తదితరులున్నారు.